www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 285 | శుక్రవారం | 21- 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## దేశానికే తెలంగాణ ప్రభుత్వం ఆదర్శం



3



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- మావోలకు గట్టి ఎదురుదెబ్బ... 22 మంది మృతి
- ఉదయం 7 గంటల నుంచి నిరంతర కాల్పులు
- ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యం
- డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు వీరమరణం
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం

తొలిఅడుగు, ఛత్తీస్‌గఢ్ : మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరహిద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఈరోజు (గురువారం) ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి.

ఎన్‌కౌంటర్ స్థలం నుంచి భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను

2

## అక్కడ తాకడం అత్యాచారం కాదు




### అలహాబాద్ హైకోర్ట్ సంచలన తీర్పు

తొలిఅడుగు, అలహాబాద్ : ఓ మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి రామ్ మనోహర్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మైనర్ బాలిక వక్షోజాలను తాకడం, ఆమె పైజామా తాడును తెంపడాన్ని అత్యాచార నేరంగా పరిగణిం చలేమని వ్యాఖ్యానించారు. ఈ చర్యలు తీవ్రమైన

2

## భర్త మృతదేహంతో లవర్ బైక్ పై చక్కర్లు



తొలిఅడుగు, డెస్క్ : పెళ్లికి ముందు ప్రేమ ఒకప్పటి మాట. మరి ఇప్పుడో అంటే.. ప్రేమకు వయసుతో సంబంధం లేదు. ఎవరు.. ఎప్పుడైనా ప్రేమలో పడొచ్చు. ఒంటరి గాళ్లు ప్రేమలో పడి జంటగా మారితే పర్లేదు.. కానీ నేటి కాలంలో అందుకు విరుద్ధమైన ప్రేమలు తెరమీదకి వస్తున్నాయి. పెళ్లై పిల్లలున్న వారు కూడా ప్రేమలో పడుతున్నారు.

2

# అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ

### ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు



తొలిఅడుగు, అమరావతి : ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయికి వచ్చిందంటే మంద కృష్ణ, సీఎం చంద్రబాబు నాయుడే కారణమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గురువారం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు లేని కులాలపైనే విస్తృతంగా చర్చలు జరిగాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఎస్సీ వర్గీకరణపై సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో రెల్లి కులస్తులు అధిక శాతం ఉన్నారని గుర్తు చేశారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2026లో జనగణన జరుగుతుందని తెలిపారు జనగణన తర్వాత జిల్లాల వారీగా కేటగిరీల

2

### మూడు రోజులపాటు

## వానలే వానలు!



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో అప్పుడే భానుడి ప్రతాపం మొదలైంది. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రంగా వస్తుంది. దీంతో జనాలు అల్లాడిపోతున్నారు. మరో వైపు రైతులు కూడా పంటలకు సరిపడా నీరులేక అల్లాడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వాతావరణ కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు వాతావరణ శాఖ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. రానున్న మూడు రోజులపాటు రాష్ట్రంలోని పలు జిల్లాలో ఉరుములు, మెరు పులతో కూడిన వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉందని తెల్పింది. తుఫాను సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది.

### భారత రక్షణ వ్యవస్థలో

## మరో బ్రహ్మాస్త్రం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అత్యాధునిక ఆయుధాలతో భారత రక్షణ వ్యవస్థ మరింత బలపడుతోంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆర్టిలరీ గన్ కోసం ఆమోదం తెలిపింది. దీంతో భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. దేశ రక్షణ కొనుగోళ్ల ప్రక్రియను

2

### జగన్ ఆంధ్రా

## సద్దాం హుస్సేన్



తొలిఅడుగు, అమరావతి : వైసీసీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారు.. 30 ఏళ్ల పాటు పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ టీడీపీ నాయకుడు, మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా

2

# అందాల పోటీలపై రాజకీయ రచ్చ




తొలిఅడుగు, హైదరాబాద్ : 72వ మిస్ వరల్డ్ అందాల పోటీలు తెలంగాణలో జరగనున్న సంగతి తెలిసింది. ఈ పోటీలను నిర్వహించడానికి ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, గత కొద్దిరోజులనుంచి మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణలో నిర్వహించటం, అందుకోసం 200 కోట్లు ఖర్చు పెట్టడంపై రాజకీయంగా పెను దుమారం చెలరేగుతోంది. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని టార్గెట్ చేస్తూ కామెంట్లు చేస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. రాష్ట్రం అప్పుల్లో అల్లాడుతున్న టైంలో అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు పెట్టడం అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. ట్విటర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. వరుస ట్వీట్లతో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. మరి, ప్రతిపక్షం విమర్శిస్తున్నట్లుగా అందాల పోటీలు నిర్వహించటం ఖర్చుదండగా?.. పోటీల వల్ల రాష్ట్రానికి ఒరిగేదిమిటి?.. మిస్ వరల్డ్ 2025 పోటీలు మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ

2

### హరీష్‌రావుకు

## భారీ ఊరట



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది.

2

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



మొదటిపేజీ తరువాయి

స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీజాపూర్ డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందాడు. ఘటనా స్థలంలో ఎన్‌కౌంటర్, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇక... వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ దూకుడుగా కొనసాగుతోంది. ఈరోజు బీజాపూర్‌లో అతిభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు 22 మంది మావోలు హతమవగా.. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం చుట్టూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

దేశంలో మావోయిస్టు పార్టీలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శపథంలో భాగంగా గత ఏడాది జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. ఇప్పటి వరకు 300లకు పైగా మావోయిస్టులు హతమైనట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న బీజాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ముఖ్యంగా మావోయిస్టు కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతమే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. అటు తెలంగాణలో కూడా భారీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా అణచివేత ఉండటంతో తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తున్నారు

## భారత రక్షణ వ్యవస్థలో మరో బ్రహ్మాస్త్రం



మొదటిపేజీ తరువాయి

వేగవంతం చేయడానికి, దానిలో పట్టే సమయాన్ని తగ్గించడానికి రక్షణ మంత్రిత్వ శాఖ ప్రణాళికలు వేస్తోంది. ఈ క్రమంలోనే భారత రక్షణ రంగానికి ఒక ముఖ్యమైన మైలురాయిని అందుకుంది. దాదాపు రూ. 7,000 కోట్ల విలువైన అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్ కొనుగోలుకు ఆమోదం తెలిపింది. ఇది ఆర్టిలరీ గన్ తయారీలో స్వావలంబన వైపు ఒక ప్రధాన అడుగును సూచిస్తుంది. ఈ నేపథ్యంలోనే, మొట్టమొదటి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 155 ఆర్టిలరీ గన్. దాని అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ ఫైర్‌పవర్‌తో భారత సాయుధ దళాల కార్యాచరణ సామర్థ్యాలను మెరుగుపరచడానికి సిద్ధంగా ఉంది. అనేది పొడవైన 52-క్యాలిబర్ బారెల్‌ను కలిగి ఉన్న అధునాతన టోవ్డ్ ఆర్టిలరీ గన్ వ్యవస్థ. ఈ బారెల్‌ను దాని మౌంటెడ్ గన్ సిస్టమ్ కోసం అభివృద్ధి చేసింది. ఇది 40 కి.మీ వరకు కాల్పులు జరిపేందుకు వీలవుతుంది. పెద్ద క్యాలిబర్‌తో, వ్యవస్థ అధిక ప్రాణాంతకంగా భావిస్తున్నారు. స్వయంచాలకంగా పని చేసే ఈ వెపన్, లక్ష్యాన్ని స్వయంగా నిర్ధారించుకుంటుంది. దీని వల్ల సిబ్బంది అలసటను తగ్గిస్తుంది. ఈ ఆమోదం స్వదేశీ రక్షణ తయారీ, సాంకేతిక పురోగతిలో భారతదేశం పెరుగుతున్న పరాక్రమాన్ని స్పష్టం చేస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు నిదర్శనంగా, ను డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, భారతీయ ప్రైవేట్ పరిశ్రమ భాగస్వాముల సహకారం ద్వారా అభివృద్ధి చేశారు. దాని భాగాలలో 65% కంటే ఎక్కువ దేశీయంగా సేకరించారు. వీటిలో బారెల్, మజిల్ బ్రేక్, బ్రీచ్ మెకానిజం, ఫైరింగ్, రీకోయిల్ సిస్టమ్, మందుగుండు సామగ్రి నిర్వహణ విధానం వంటి కీలక ఉపవ్యవస్థలు ఉన్నాయి. ఈ అభివృద్ధి భారతదేశ రక్షణ పరిశ్రమను బలోపేతం చేయడమే కాకుండా విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని కూడా తగ్గిస్తుంది. పాత 105 తుపాకులను భర్తీ చేయడం ద్వారా భారత సైన్యం ఫిరంగిని ఆధునీకరించడంలో ప్రేరణ కీలక పాత్ర పోషిస్తుంది. భారతదేశ పశ్చిమ, ఉత్తర సరిహద్దుల వెంబడి దీని విస్తరణ సాయుధ దళాలకు గణనీయమైన వ్యూహాత్మకంగా మారనుంది. మెరుగైన కార్యాచరణ సంసిద్ధత, మందుగుండు సామగ్రి సమకూర్చినట్లువుతుంది.

## అక్కడ తాకడం అత్యాచారం కాదు

మొదటిపేజీ తరువాయి

వస్తాయని, ఆ చర్యను అత్యాచారంగా పరిగణించలేమని అన్నారు. ఉత్తరప్రదేశ్ లోని కాస్‌గంజ్‌లో పవన్, ఆకాష్ అనే ఇద్దరు వ్యక్తులు ఓ పదకొండేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. 2021 సంవత్సరంలో పవన్, ఆకాష్ అనే ఇద్దరు వ్యక్తులు బైక్ మీద వెళ్తూ 11 ఏళ్ల బాలికకు లిఫ్ట్ ఇచ్చారు. మార్గమధ్యంలో ఆమెపై దాడికి పాల్పడారు. బాధితురాలి వక్షోజాలను పట్టుకుని, ఆమె పైజామా తాడును తెంపేశారు. తర్వాత ఆమెను కల్వర్టు కిందకు లాగడానికి ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో అటుగా వెళ్లేవారు జోక్యం చేసుకోవడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు



పోలీసులు కేసు నమోదు చేశారు. కాస్‌గంజ్ ట్రయల్ కోర్టు ఆదేశాలతో పవన్, ఆకాష్‌పై పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కింద సమన్లు జారీ చేశారు. ట్రయల్ కోర్టు ఆదేశాలను నిందితులు అలహాబాద్ హైకోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు న్యాయమూర్తి రామ్ మనోహర్ మిశ్రా సమన్లలోని సెక్షన్లను సవరిస్తూ సంచలన తీర్పు వెలువరించారు. మైనర్ బాలిక వక్షోజాలను తాకడం, ఆమె పైజామా తాడును తెంపడం, కల్వర్టు కిందకు తీసుకెళ్లడాన్ని అత్యాచారంగా, అత్యాచార యత్నంగా పరిగణించలేమని అన్నారు. నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని స్పష్టం చేశారు. నిందితులపై పోక్సో చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354-బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారు.

## భర్త మృతదేహంతో లవర్ బైక్ పై చక్కర్లు

మొదటిపేజీ తరువాయి

ఇలా చేయడమే తప్పంటే.. తమ ప్రేమకు అడ్డు వస్తే.. కట్టుకున్న వాళ్లని, కన్న వాళ్లని, ఆఖరికి కడుపున పుట్టిన వారిని కూడా అంతమొందించడానికి వెనకాడటం లేదు. గత కొన్నాళ్లుగా మన సమాజంలో ఈ తరహా దారుణాలు పెరిగిపోతున్నాయి. తాజాగా ఈ కోవకు చెందిన మరో దారుణం ఒకటి వెలుగులోకి వచ్చింది. లవర్ తో కలిసి భర్తను దారుణంగా హత్య చేయడమే కాక పట్టపగలు.. భర్త మృతదేహాన్ని బైక్ పై తీసుకెళ్లి.. తగలబెట్టిన ఘటన తాజాగా వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ నెట్టింట వైరల్ గా మారింది. ఈ దారుణం జైపూర్ లో వెలుగు చూసింది. ధన్నలాల్ సైని అనే వ్యక్తికి కొన్నాళ్ల క్రితం గోపాలి దేవితో వివాహం జరిగింది. ధన్నలాల్ స్థానికంగా కూరగాయలు అమ్ముతూ.. కుటుంబాన్ని పోషించేవాడు. అలా కొన్నాళ్ల పాటు వీరి కాపురం సజావుగానే సాగింది. ఐదేళ్ల క్రితం వీరి జీవితంలోకి దీన్దయాల్ కుశ్వాహ అనే వ్యక్తి ప్రవేశించాడు. అప్పటి నుంచి వీరి జీవితం మారిపోయింది. గోపాలి దేవి, దీన్దయాల్ మధ్య పరిచయం పెరిగి.. అది కాస్త వివాహేతర బంధంగా మారింది. దీనదయాల్ స్థానికంగా ఉన్న బట్టల షాప్ లో పని చేసేవాడు. ఇక గోపాలి దేవి తాను ఓ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాని భర్తకు అబద్ధం చెప్పి ఇంటి నుంచి వెళ్లి దీన్దయాల్ ను కలుసుకునేది. కొన్నాళ్లకు గోపాలి దేవి తీరుపై ఆమె భర్తకు అనుమానం వచ్చింది. దాంతో ఆమెకు తెలియకుండా వెంబడించడంతో వీరి వ్యవహారం బయటపడింది. ఫ్యాక్టరీ లో పని అని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన గోపాలి దేవి.. దీన్దయాల్ పని చేస్తున్న బట్టల షాప్ కు వెళ్లింది. భార్యను వెంబడిస్తున్న వెళ్లిన ధన్నలాల్.. బట్టల షాష్ లో అభ్యంతరకర రీతిలో ఉన్న గోపాలి దేవి, దీన్దయాల్ ను పట్టుకున్నాడు. దీని గురించి వారిని నిలదీశాడు. ఈ క్రమంలో వారు మాట్లాడుకుందామని నమ్మించి ధన్నలాల్ ను పై అంతస్తులో ఉన్న మరో షాప్ కు తీసుకెళ్లారు. అనంతరం గోపాలి దేవి, ఆమె ప్రియుడు ఇద్దరు కలిసి ధన్నలాల్ మీద దాడి చేశారు. ఐరన్ రాడ్ తో అతడి తలపై కొట్టి.. తాడుతో మెడకు ఉరి బిగించారు. ఈ క్రమంలో ధన్నలాల్ అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం గోపాలి దేవి, దీన్దయాల్ ఇద్దరు కలిసి ధన్నలాల్ శరీరాన్ని ఓ సంచిలో ప్యాక్ చేసి.. మోటార్ సైకిల్ మీద తీసుకెళ్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో దహనం చేశారు. వీరు ఓ మార్కెట్ గుండా వెళుతుండగా.. అక్కడే ఉన్న సీసీటీవీలో గోపాలి దేవి, దీన్దయాల్ ఇరువురు ధన్నలాల్ డెడ్ బాడీని తీసుకెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి.

## అందాల పోటీలపై రాజకీయ రచ్చ

మొదటిపేజీ తరువాయి

దేశాలకు చెందిన వారు పాల్గొననున్నారు. 3 వేల మంది ప్రపంచ మీడియా ప్రతినిధులు హాజరుకానున్నారు. తెలంగాణలోని 10 ప్రాంతాల్లో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ప్రారంభ, ముగింపు కార్యక్రమాలు హైదరాబాద్‌లో జరుగుతాయి. దీనికోసం హైటెక్స్, శిల్పారామం, గచ్చిబౌలి స్టేడియాలను పరిశీలిస్తున్నారు. మిగిలిన 8 ఈవెంట్లు తెలంగాణలోని పోచంపల్లి, యాదగిరిగుట్ట,రామప్ప, లక్నవరం, నాగార్జున సాగర్, వికారాబాద్ వంటి ప్రాంతాల్లో జరగనున్నాయి. ఇక, ఈ మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర పర్యాటకం, సంస్కృతి, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి వేదికగా మలుచుకుంటామని పర్యాటక శాఖ వెల్లడించింది. మొత్తం పది చోట్ల మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించటం ద్వారా ఆయా ప్రాంతాలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రమోషన్ చేసినట్లు ఉంటుందని భావిస్తోంది. పోచంపల్లి ఈవెంట్ సందర్భంగా సుందరీమణులు పోచంపల్లికి వెళ్లనున్నారు. చేనేత కార్మికులతో ముచ్చటించనున్నారు. చేనేత వస్త్రాల తయారీని వారు పరిశీలించనున్నారు. ఆ తర్వాత పోచంపల్లి చీరెలను ధరించి స్టేజి మీద ర్యాంప్ వాక్ చేయనున్నారు. ఇలా చేయటం ద్వారా చేనేత వస్త్రాలకు అంతర్జాతీయంగా మంచి గుర్తింపు వస్తుందని సాంస్కృతిక శాఖ భావిస్తోంది. బౌద్ధులను ఆకర్షించేందుకు నాగార్జున సాగర్ లోని బుద్ధవనాన్ని ఎంపిక చేశారు. అందాల పోటీల్లో పాల్గొనే వారంతా బుద్ధవనం ప్రాజెక్టును సందర్శించనున్నారు.

## అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ

మొదటిపేజీ తరువాయి

విభజన ఉంటుందన్నారు. కేటగిరీల కోసం 1996లో కమిటీ వేశామని సీఎం చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారమవుతోందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. ఇక టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టుబడి ఉందని ఆయన గుర్తు చేశారు.

## హరీష్‌రావుకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి

ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా

## జగన్ ఆంధ్రా సద్దాం హుస్సేన్

మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శీశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారు' అని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శీశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్త నూతన గృహప్రవేశం హాజరైన హరీష్ రావు



తొలి అడుగు, చిన్నకోడూరు, మార్చి 20 : చిన్నకోడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్త అయిన కటికం సాయి,నవ్య గృహప్రవేశం ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావు వారి కుటుంబ సభ్యులు హరీష్ రావును సాలువతో సన్మానించారు రాష్ట్ర నాయకులు రాధాకృష్ణశర్మ మాజీ సర్పంచి ఉమేష్ చంద్ర ఎంపిటిసి శ్రీనివాస బైండ్ల సుధాకర్ రాజశేఖర్ రెడ్డి అనిల్ ఇతరులు మరియు బిఆర్ఎస్ నాయకులందరూ పాల్గొన్నారు.

# దేశానికే తెలంగాణ ప్రభుత్వం ఆదర్శం

- బీసీ బిల్లు ఆమోదించడం చరిత్ర
- కాంగ్రెస్ నాయకుడు గాలి అనిల్ కుమార్
- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సన్మానం

తొలిఅడుగు పటాన్ చెరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ నాయకుడు గాలి అనిల్ కుమార్ అన్నారు. దేశంలో బలహీన వర్గాలైన బీసీల కోసం ఏ రాజకీయ పార్టీ చిత్తశుద్ధితో లేదన్నారు. వందేళ్ల స్వాతంత్ర్యానికి దగ్గరగా కావస్తున్నా బీసీలకు ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు కల్పించడంలో బీసీల కుల గణన చేయడంలో ఏ ప్రభుత్వాలు సాహసం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేసి లెక్కా పక్కా చేసిందన్నారు. బీసీల జనాభాకు తగ్గట్టు 42 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, ఉపాధి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించేలా చట్టం తేవడం ఎంతో సంతోషకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన విషయంలో దేశానికే ఆదర్శమని ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం అభినందనీయమని కాంగ్రెస్ నేత గాలి అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా.. కాంగ్రెస్ సర్కారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు అనివార్యంగా బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాల్సి వచ్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేయడంతోపాటు బీసీ రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదించిందని



చెప్పారు. ఈ మేరకు గురువారం ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు. అనంతరం గాలి మీడియాతో మాట్లాడుతూ.. యావత్ తెలంగాణ బీసీ ప్రజల తరపున తెలంగాణ ప్రభుత్వానికి తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని చెప్పుకొచ్చారు. ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓబుకేశ్వాపూర్ జడ్పీ హెచ్ ఎస్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

- ఎర్త్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరిగింది.. - పాఠశాల హెచ్ ఎం వీరాంజనీ
- ఎర్త్ ఫౌండేషన్ స్కిల్స్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల ప్రవర్తన చాలా మారింది.. - సామాజికవేత్త కొమ్ము రాజు

తొలి అడుగు, జనగామ, మార్చి 20 : ఈరోజు జనగామ జిల్లా, జనగామ మండలం ఓబుల్కేశ్వాపూర్ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో హెచ్ ఎం వీరాంజనీ అధ్యక్షతన 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎర్త్ ఫౌండేషన్ - యాప్స్ అసోసియేట్స్ ఆద్వర్యంలో పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేయగా ముఖ్య అతిథులుగా జనగామ విద్యాశాఖ ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సామాజికవేత్త కొమ్ము రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలు బయంలేకుండ రాయాలని సామాజికవేత్త కొమ్ము రాజు సూచించారు, మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ విద్యార్థులకు ఒక మంచి కార్యక్రమాన్ని యాప్స్ అసోసియేట్స్ సాఫ్ట్వేర్ కంపెనీ సౌజన్యంతో జనగామ తీసుకువచ్చి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందేల, విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చేలా, చదువు విలువ తెలిసేలా, తల్లిదండ్రుల కష్టం తెలిసేలా, ఉన్నత లక్ష్యాలను సాధించాలనే వినూత్న



రీతిలో పాఠ్యబోదనలు చేస్తూ గొప్పగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, ప్రపంచ రికార్డు గ్రహీత మహ్మద్ అబ్బాస్, విద్యార్థి నాయకులు చిటుకుల అశోక్, ఆసర్ల సుభాష్, తుంగ కౌశిక్, ఎర్త్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ నరేష్, పి ఈ టీ ప్రవీణ్, సైన్స్ కో ఆర్డినేటర్ రాధిక తదితరులు పాల్గొన్నారు..

## ఈటల రాజేందర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన - జనసేన నాయకుడు ప్రేమ కుమార్



తొలిఅడుగు, కూకట్ పల్లి: శామీర్ పేట మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ స్వగృహము నందు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈటెల రాజేందర్ ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్.నాగేంద్ర, కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ , సురేంద్రనాథ్, సిద్ధినేని శివ, బి.ఎన్.మల్లికార్జున, పులగంసుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతంగా తీర్చిదిద్దేది చదువే

- ఇష్టపడి చదవాలి...ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలి
- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి
- మియాపూర్ స్కూల్ లో స్టూడెంట్స్ కు ఎగ్జామ్ ఫ్యాడ్, పెన్నులు అందజేత

తొలిఅడుగు, శేరిలింగంపల్లి : ప్రపంచంలో ఉన్నతంగా తీర్చిదిద్దేది చదువు ఒక్కటే.. ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును నిర్లక్ష్యం చేయవద్దని బారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. విద్య వల్ల ప్రపంచంలో గొప్ప స్థానాలకు ఎదగొచ్చని ఆయన సూచించారు. ఎంత క్లిష్ట పరిస్థితులు వచ్చినా చదువును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రపంచానికి మనల్ని గొప్పగా పరిచయం చేసేది చదువు ఒక్కటే అన్నారు. తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఆదారపడి ఉందన్న మహనీయుల మాటను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కన్న తల్లిదండ్రులతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. అక్షరాలను నమ్మిన ఎవరూ నష్టపోరని ఏదో ఒక రోజు ఉన్నత స్థానాల్లో నిలవడం ఖాయమన్నారు. చదవును కష్టం అనుకోకుండా... ఇష్టంగా చదవాలని సూచించారు. బంగారు భవిష్యత్ ను నిర్ణయించేది చదువేనని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాల్లో నిలువాలని విద్యార్థులకు



సూచించారు. గురువారం మియాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్ లు, పెన్నులను బహుమతికి అందజేశారు. పరీక్షల సమయం కావడంతో ఎవరూ ఆందోళన చెందకుండా, నిబద్ధతతో చదవితే మంచి మార్కులను సాధించడం సులువు అని స్టూడెంట్స్ కు సూచించారు. చదువుకు కుల, మతాలతో సంబంధం లేదని, ఉన్నత స్థానాల్లో నిలిచేందుకు ఉపయోగపడేది కేవలం చదువేనని వెల్లడించారు. చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్కూల్ కి మంచి పేరును తీసుకురావాలన్నారు. చదువును బట్టి సమాజంలో గౌరవాలు దక్కుతాయన్నారు. ఎంత ఎత్తుకు



ఎదగాలన్నా దానికి చదువు ఒక్కటే మార్గమన్నారు. పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు, చదివిన స్కూల్ కు మంచి పేరును తీసుకువచ్చేలా, భవిష్యత్ కి ఇప్పటి నుంచే బాటలు వేసుకుంటూ ముందుకు వెళ్లాలని రవీందర్ యాదవ్ విద్యార్థులకు సూచనలు చేశారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు క్రమపద్ధతిలో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

# జమిలి ఎన్నికలే అభివృద్ధి భారత్ కి సోపానం




నర్మెట మండల అధ్యక్షుడు రంగు మురళి గౌడ్

తొలిఅడుగు, జనగామ, మార్చి 20 : భారత్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే జమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యం అవుతుందని బిజెపి మండల అధ్యక్షుడు రంగు మురళి గౌడ్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ నర్మెట మండల ప్రోగ్రామ్ కన్వీనర్ బొజ్జపల్లి సుభాష్ అధ్యక్షతన నర్మెట మండలం కె ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రజాధనంతో పాటు ప్రభుత్వాల కార్యానిర్వహణ సమయం వృధా అవుతుందని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో దేశం ఆస్తిత్వం పాలూకావాడానికి ప్రధానకారణం పార్లమెంట్ ఎన్నికలతో అసెంబ్లీ ఎన్నికల్లో ఆస్థిరత తీసుకరావడం తో దేశం ప్రతి రెండూనెలాలకొకసారి ఎన్నికల వాతావరణం లోకి అకారణంగా నెట్టివేయడం జరుగుతుందని దీనివల్ల దేశాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యం పటిష్టంగా క్షేత్రస్థాయినుండి బలపడాలంటే జమిలి ఎన్నికలే శరణ్యమని అన్నారు. ఈ కార్యశాలలో బిజెపి జిల్లా కార్యదర్శి ఒకే దేశం ఒకే ఎన్నిక మండల కన్వీనర్ ధారావత్ రాజు నాయక్ కో కన్వీనర్ సోక్కం అనిల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని మండల ఉపాధ్యక్షులు చెవుల రాజు. జహంగీర్ మండల కార్యదర్శులు మెతుకు సిద్ధులు. కొర్ర నరేష్ బీజేవైఎం నాయకులు బైకన్ రంజిత్ పులి కపిల్ సీనియర్ నాయకులు చలం శంకరయ్య గోపాల్ చారి గాల్ రెడ్డి బూత్ అధ్యక్షులు పాతూరి నారాయణ. సురేష్. సుధాకర్. శివ. సంపత్ నాగరాజు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10 వ తరగతి పరీక్షలు వ్రాయుచున్న విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

**- ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్**



తొలిఅడుగు, కల్వకుర్తి, మార్చి 20 : రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ రేపు జరగబోయే పరీక్షల గురించి విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని పరీక్షలకు బయలుదేరే ముందు ఇంటి వద్ద హాల్ టికెట్,పెన్నులు, ప్యాడ్లు,జామెంట్రీలు మరియు పరీక్షలకు కావలసిన వస్తువులన్నీ సరిచూసుకొని పరీక్షా సమయానికి అర్ధగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు వెళ్ళవలెను,పరీక్షలు రాసే సమయంలో కోశ్చిన్ పేపర్ ను ఒకటికి రెండుసార్లు ప్రశాంతంగా చదివి ఒత్తిళ్లకు లోను కాకుండా సరియైన సమాధానములు వ్రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని తెలియజేశారు,అదేవిధంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు.

## మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నెంబర్ల లిస్ట్ మున్సిపల్ అధికారులకు ఇవ్వాలని సిపిఎం పార్టీ .జనగాముతాసిల్దార్ డి టి కి వినతి పత్రం


**- ఇంటి నెంబర్ల లిస్టు మున్సిపల్ అధికారులకు ఇచ్చి సహకరించాలని సిపిఎం డిమాండ్ - జోగు ప్రకాష్ సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి**

తొలిఅడుగు, జనగామ, మార్చి 20 : జనగామ పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని గురువారం జనగామ తాసిల్దార్ డి టి కి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం జరిగిన కార్యక్రమంలో జోగు ప్రకాష్ సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ 2012-2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ జనగామ తాసిల్దార్ టోకెన్ సిక్స్ ఇచ్చిన లిస్టును మున్సిపల్ అధికారులకు ఇచ్చి సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఇండ్లు లేని వారందరికీ శామీర్పేట గ్రామ శివారులో 1144 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ వాటికి స్థలాలు చూపించలేదు. సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించి అధికారుల ద్వారా స్థలాలను లేఔట్ చేయించి ప్రజలకు ఇప్పివ్వడం జరిగింది. ఆ స్థలంలో పేదలు తమకు కలిగేదాంట్లో ఒక్కొక్క రూము వేసుకున్నారు . కానీ వాటికి ఇంటి నెంబర్లు వేయమని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించడం అయినా ఫలితం లేదు ఇప్పుడు జనగామ కమిషనర్ నరసింహులు కి ఇవ్వడం జరిగింది ..ఈ సందర్భంగా ఇంటి నెంబర్లు ఏప్రిల్ మొదటి వారంలో నెంబర్లు వేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఒకవేళ నెంబర్లు వేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు రూపకల్పన చేసి పాలనను ఎండా కడతామని వారు హెచ్చరించారు. ఇండ్లు నిర్మించుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లోను ఇచ్చి మౌలిక వసతులు మంచినీరు కరెంటు రోడ్లు సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బుట్ల శ్రావణ్ నాయకులు బండ సౌందర్య మారపాక సుధాకర్ బూడిద అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ద బెస్ట్

**బీఆర్ఎస్వీ చిన్నకోడూరు మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి.**



తొలి అడుగు, చిన్న కోడూరు, మార్చి 20 : నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు, కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకొని మీ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు... ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మాజీ మంత్రివర్యులు ,సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారు విద్యార్థులకు నియోజకవర్గం లోనా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ పుస్తకాలను అందించి విద్యా బోధన సులభమయ్యే విధంగా కృషి చేసారు.... పదో తరగతి ఫలితాల్లో గత ఏడాది చిన్నకోడూరు మండలంలో మండలంలో 62 మంది విద్యార్థులకు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారని గుర్తు చేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి అధిరోహించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## స్పృహ కోల్పోయిన నిరాశ్రయునికి నీడనందించిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

తొలిఅడుగు, జనగామ, మార్చి 20 : జనగామ పట్టణంలోని మున్సిపల్ క్వార్టర్స్ పరిసర ప్రాంతంలో నిలువ నీడలేని నిరాశ్రయుడు అనాధ స్పృహ కోల్పోయి ఉన్న సమయంలో అటుగా వెళుతున్న సాంబరాజు లక్ష్మి ఇద్దరు అమ్మాయిలు వీడియో తీసి జనగామ అమ్మ ఫౌండేషన్ మంతెన మణికుమార్ కి పంపించడం జరిగింది స్పందించిన తాను అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మద్దెల కార్తిక్,యండి అఫ్రోజ్, సంఘటన స్థలానికి చేరుకున్నాను వెనువెంటనే సాక్షి రిపోర్టర్ గౌరవ కిరణ్ జనగామ గౌరవ జిల్లా కలెక్టర్ జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ జనగామ పోలీస్ లు విభాగం సఖి కేంద్రం వారు సంఘటన స్థలానికి చేరుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించి చికిత్స అందించుతున్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చికిత్స అనంతరం షామీర్పేటలోని రుద్రమదేవి ఆశ్రమంలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ మానవత్వంతో సమాజంలో నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలను స్పృహ కోల్పోయిన వెనువెంటనే స్పందించిన సాంబరాజు లక్ష్మీ కి జనగామ జిల్లా కలెక్టర్ కి సాక్షి రిపోర్టర్ కిరణ్ కి జిల్లా పోలీస్ విభాగం జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ప్రతి ఒక్కరు మానవత్వంతో సమాజంలో మండల జీవిస్తున్న నిరాశ్రయులను అనాధలను అక్కున చేర్చుకుని సహాయం చేసి మానవత్వాన్ని చూపెట్టాలని ప్రభుత్వం ఒక షెడ్డును ఏర్పాటు చేసి వారికి దాతల సహాయంతో త్రాగునీరు బట్టలు ప్రతిరోజు తోచినత ఆహారాన్ని దాతలు అందించేందుకు ఒక షెల్టర్ ఏర్పాటు చేయడం వల్ల రోడ్ సైడ్ నివసిస్తున్న వారికి మనమందరం కలిసికట్టుగా మనలా సమాజంలో మానవుడు మతి స్థిమితం లేని నిరాశ్రయులకు అనాధలను అక్కున చేర్చుకునేందుకు సహాయ పడుతుందని భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని యువతకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.







## ఊపిరితిత్తులు హరిత వనాలు

తొలి అడుగు, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.6 బిలియన్ల గిరిజనులు తమ ఆహారం, ఆవాసం, శక్తి, ఔషధాలు, ఆదాయ వనరులు, జీవన భృతులకు అడ్మిషన్లు మాత ఒడిన జీవితాలను గడుపుతున్నారు. దాదాపు 80 శాతం జీవవైవిధ్య పరిరక్షణ అడవులతోనే సుసాధ్యం అవుతున్నది. అడవులతో మానవాళికి కలప, వంట చెరుకు, పేపర్, ఫర్నీచర్, ఔషధాలు, జిగురు, ఆహారం, పూలు/పండ్లు/కాయలు/మొగ్గలు, శుద్ధ జలం, పశుగ్రాసం, పీచు పదార్థాలు, నూనెలు లాంటి అనేక ఉత్పత్తులు ఉచితంగా, సమృద్ధిగా అందుబాటులో ఉంటున్నాయి. అడవుల పరోక్ష ప్రయోజనాల్లో వానలు కురవడం, భూతాపం అదుపులో ఉండడం, కరువు నివారణ, జీవవైవిధ్యం సంరక్షించబడడం, నేల నాణ్యత పెరగడం, నేల కోత అరికట్టబడడం, వరదలను అదుపు చేయడం, గాలి శుద్ధి చేయబడడం, కార్బన్‌ను తొలగించడం, వాతావరణ సానుకూల మార్పులు జరగడం లాంటి పలు అంశాలు ఉన్నాయి. స్వార్థపూరిత, అనాలోచిత, అజ్ఞాన మానవ ప్రమేయాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తరుగుతోంది. ప్రతి ఏట దాదాపు 13 హెక్టార్ల అడవులు కోతకు గురి అవుతున్నాయి. భూగోళతలంపై దాదాపు 30 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలి. పోడు సాగు, కలప స్మగ్లింగ్ లాంటివి కూడా అటవీ విస్తీర్ణం తగ్గడానికి కారణం అవుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేటికి దాదాపు సగానికి పైగా అడవులను ప్రపంచం కోల్పోవడంతో నేడు విపరీతమైన ప్రతికూల వాతావరణ మార్పులను చవిచూస్తున్నాం. భూమాత ఊపిరితిత్తులు, కార్బన్ శోషణ కేంద్రాలుగా అమూల్య సేవలను అందిస్తున్న అడవుల పరిరక్షణ ఉద్యమాలకు ఊపిరి పోయడానికి ఐరాస ప్రతి ఏట 21 మార్చిన "అంతర్జాతీయ అడవుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫారెస్ట్రీ)"ని పాటించారని 2013లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2025 అంతర్జాతీయ అడవుల దినోత్సవ ఇతివృత్తంగా "అడవులు - ఆహారం (ఫారెస్ట్స్ అండ్ ఫుడ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

## జనగామ జిల్లా పేరు మార్చొద్దు - జనగామ జిల్లా జేఏసీ

**- జనగామలో అభివృద్ధి పనులు చేసి వాటికి మహనీయుల పేర్లు పెట్టాలి. - మంగళంపల్లి రాజు**

**- జనగామ జిల్లా పేరు మార్చొద్దని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన జనగామ జిల్లా జేఏసీ**

తొలిఅడుగు, జనగామ, మార్చి 20 : ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశమైన జనగామ జిల్లా జేఏసీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపి, జనగామ జిల్లా పేరు మార్చే ఉద్యమాలు చేయొద్దని కుల సంఘాలకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ప్రభుత్వం కూడా పేరు మార్చే చర్యలు చేపట్టొద్దని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు డిమాండ్ చేశారు. జనగామ అనే పేరు ఒక చారిత్రక నేపథ్యం ఉన్న ప్రజా చైతన్యం తీసుకువచ్చే తీరని పేరు అని జనగామ గడ్డపై ఎందరో మహనీయులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి నల్ల నర్సింహులు, చుక్క సత్తయ్య బమ్మెర పోతన పాల్కూరు సోమనాథుడు ఇంకా ఎందరో గొప్ప నాయకులను కన్న గడ్డగా వీరగడ్డగా జనగామకు ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన పేరు కొనసాగుతూ వస్తుంది ఇటువంటి పేరును మార్చడం అంటే తల్లి పేరును మార్చడమే అవుతుంది కాబట్టి మహనీయుల పేర్లు పెట్టడానికి జనగామ జిల్లా అభివృద్ధి చేసి లైబ్రరీకి ఆడిటోరియాలకి చౌరస్తా కి కొత్త మండలాలకి ఇంకా ప్రత్యేకమైన కార్యక్రమాలు ద్వారా జనగామ గడ్డపై పుట్టిన వీరులకు నివాళులు అర్పించారే తప్ప జనగామ జిల్లా పేరు మార్చాలని ఆలోచన ఏ కుల సంఘం కూడా చేయకూడదని జనగామ జేఏసీ పక్షాన చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నట్టు జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆసర్ల సుభాష్ వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల రహుల్ టీజీవిపి పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్ మహమ్మద్ ఇమ్రాన్ మహమ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు..





తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# తెలుగు తనానికి నిర్వచనం

అచ్చ తెలుగు మాటలతో అందమైన పద్యాలు అల్లగలిగిన ఆధునిక కవుల్లో ఆయనను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు. కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్న ప్రతిభాశాలి ఆయన. భాషాపరంగా ఆయన సంప్రదాయ బద్ధుడైనా భావనా పరంగా ఆధునికులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన, తెలుగు భాషానురక్తి కలిగిన జాతీయోద్యమ కవి. ఆయనే అభినవ తిక్కన బిరుదాంకితుడు తుమ్మల సీతారామ మూర్తి. సౌమ్యశీలి, నిరాడంబరుడు, గాంధేయ వాది, తెలుగు రైతుబిడ్డ, ఆధునిక పద్య కవుల్లో అన్నింటా ముందుండి తెలుగు భాషానురక్తి కలిగిన మహాకవి. తుమ్మల సీతారామమూర్తి 1901 డిసెంబర్ 25 న గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చెంచమాంబ, నారయ్య. తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించారు. "మహాత్ముని ఆస్థానకవి" అని కట్టమంచి రామలింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మ కథ వంటి ఆదర్శ ప్రౌఢ కావ్యాలు, ఆత్మార్పణము, రాష్ట్ర గానము, ఉదయ గానము, పఱిగ పంట, పైర పంట, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు. 1930లో ఆయన ఆంధ్ర విశ్వ విద్యాలయము నుండి ప్రథమ శ్రేణిలో ఉభయ భాషా ప్రవీణ పట్టాను అందుకున్నారు. చదువు పూర్తయ్యాక, తన స్వగ్రామం కావూరు లోని తిలక్ జాతీయ పాఠశాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసారు. 1930 నుండి 1957 వరకు గుంటూరు జిల్లా బోర్డులోని దుగ్గిరాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసారు. 1920 - 1930 మధ్య కాలంలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1922లో జైలుశిక్ష అనుభవించారు. 1928లో తుమ్మల 'ఆత్మార్పణము' అనే కావ్యాన్ని రచించారు. 1938 లో 'సోదరా లెమ్ము, నీ హక్కులందు కొమ్ము' అని ఆంధ్ర రాష్ట్ర సిద్ధి కోసం తన 'రాష్ట్ర గానం' ద్వారా తెలుగువారిని వెన్ను తట్టి లేపారు. తెలుగువారి పూర్వవైభవాన్ని ఎలుగెత్తి చాటి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రబోధించారు. 1840లో ధర్మజ్యోతి అనే ఒక గాథను,1943లో 'పఱిగి పంట', 1950లో గాంధీజీ ఆత్మకథకు పద్య అనువాదమైన 'ఆత్మకథ'ను రచించారు. 1953లో 'ఉదయగానం' గావించారు. 1955లో 'శబిల' అనే ఖండ కావ్యాల సంపుటిని వెలువ రించారు. తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణమైన 'సంక్రాంతి తలపులు' ఈ సంపుటి లోనివే. 1957లో 'గీతాధర్మము' పేరుతో భగవద్గీతకు అనువాదం చేశారు. భర్తృహరి నీతి శతకాన్ని 'తెలుగు నీతి' పేరుతో తెనిగించారు. 'సర్వోదయ' సిద్ధాంతాన్ని విశదీకరిస్తూ 1960లో 'సర్వోదయ గానం' చేశారు. 1963లో తన అభిరుచులు, ఆదర్శాలు, అనుభవాలు వెల్లడి చేస్తూ 'నేను' అనే కావ్యాన్ని,1964లో 'పైరపంట', 1967లో ఆదర్శ ప్రాయులైన కొందరు త్యాగ ధనుల గుణగణాలను విశదీకరిస్తూ 'సమదర్శి' రచించారు. తుమ్మల కవిత్వంలో గ్రామీణ జీవిత, ఆంధ్రత్వ, భారతీయత్వ, విశ్వమానవత్వ లక్షణాలుంటాయి. ఆయనది ప్రధానంగా ధర్మ ప్రబోధనాత్మక కవిత్వం. తాను తెలుగు వాడననే అభిమానం ఆయనలో ఎక్కువ. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు చరిత్ర, తెలుగు సంస్కృతి అంటే పులకించి పోయేవారాయన. కాల్పనిక వాదం, మానవీయత, దేశభక్తి అనే మూడు ప్రధాన అంశాలతో సీతారామ మూర్తి గారు తన రచనలను కొనసాగించారు. అనేక నాటకాలు, హరికథలు కూడా రచించారు. తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలను కీర్తిస్తూ, ఘన సన్మానం చేసి 'అభినవ తిక్కన' అనే బిరుదును ఇస్తే, వినయ పూర్వకంగా, తాను తిక్కన అంత ఘనుణ్ణి కాదని, 'తెలుగు భాషకు సేవకుడను' అనే అర్థం వచ్చేలా 'తెనుగు లెంక' అని పేరు పెట్టుకున్న మహాకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి. రైతు జీవితానికి కావ్య గౌరవం కల్పించి, తెలుగు నుడికారానికి ప్రాణంపోసి, తెనుగు దనానికి నిర్వచనంగా నిలిచిన తుమ్మలను కొంగర జగ్గయ్య 'కళా తపస్వి'గా సంభావించారు. ఒకనాడు వెండి తెర నాయకుడైన చిత్తూరు నాగయ్యకు తుమ్మల అభిమాన కవి. 1949 నిడుబ్రోలులో - గజారోహణము, గండ పెండేరము, కనకాభిషేకము, సువర్ణ కంకణము. 1960లో అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సత్కారముబీ 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదానముబీ 1969లో కేంద్ర సాహిత్య అకాడమీ బహు మానముబీ 1969లో ఆంధ్ర విశ్వ విద్యాలయము "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కారముబీ 1984 మద్రాసులో శ్రీ ఎల్. వి. రామయ్య చారిటీస్ జాతీయకవి అవార్డుబీ 1985 లో నాగార్జున విశ్వ విద్యాలయం నాగార్జున విశ్వ విద్యాలయము "డాక్టర్ ఆఫ్ లెటర్స్" (డి.లిట్) బిరుదుతో సత్కారము పొందారు. నాటి యువ కవులను ఉద్దేశించి...వచనము గేయము ఆధారముగా చేసుకొని యువ కవులు వ్యవహారిక భాషలో కవిత్వము వ్రాయుచున్నారు. వీరిలో శ్రీశ్రీ వంటి సిద్ధహస్తులు కొందరున్నారు. భాషా మార్గము ఏద్దైనను రచయిత లోతుగా సాహిత్య కృషి చేసినపుడే పది కాలాల పాటు అది చరిత్రలో నిలుచును. మా తరం వారు చదివినంత గట్టిగా నేటి యువతరం కావ్య పఠనం చేయడం లేదు. పత్రికల నిండా ఏదో రాస్తున్నారు.' అని తుమ్మల వ్యక్త పరిచిన అభిప్రాయం నేటికీ అక్షరాలా వాస్తవమని అనిపించక మానదు.1990 మార్చి 21 న గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామాలో తుమ్మల సీతారామమూర్తి మరణించారు. ఇరవై నాలుగు వేల పద్యాలు వ్రాసినా, ఆయన సాహిత్యం నిరాదరణకు గురవడం శోచనీయం. విద్యార్థులకు పాఠ్యాంశంగా ఆయన రచనలు ఉండక పోవడం తెలుగు సాహిత్యాభిమానులకు బాధాకరం.

# వీఆర్ఏ వారసులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

## సిద్దిపేట 61 సంవత్సరాల పైబడిన వారి వీఆర్ఏ జిల్లా అధ్యక్షుడు గుడుమల్ల రాజలింగం



తొలి అడుగు, సిద్దిపేట, మార్చి 20 : ఈరోజు సిద్దిపేట కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సిద్దిపేట జిల్లా 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఏ జిల్లా అధ్యక్షులు గుడుమల్ల రాజులింగం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది మరియు మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్న 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏ వారసులను ఆదుకోవాలని వీఆర్ఏ 61 ఏండ్లు వయసు పైబడిన వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, మరణించిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏల పోరాట ఫలి తంగా వీఆర్ఏ లందరినీ వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లోకి ప్రమోషన్ కల్పించి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్ఏల సమస్యలు గత 20 నెలల నుండి పెండింగ్లో ఉన్నా యని, వీఆర్ఏల వారసులకు నియమాకాలను వెంటనే చేప ట్టాలని కోరారు. 61ఏండ్లు వ యసు పైబడిన 3,797 మంది వీఆర్ఏల వారసులను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని కోరారు. 20 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 342 మంది వీఆర్ఎలు వారి వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అప్పులు తీరలేక వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ మరణా లన్నింటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. వీఆర్ఎలు చేస్తున్న పోరాటం న్యాయ బద్ధమైనదని వారి సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు ఇకనైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి రాష్ట్రంలో 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఏ వారసులకు నియామక పత్రాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ గారిని కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులు ఆంజనేయులు శ్రీనివాస్ కిషన్ మధు మహేష్ రాణి శ్రీహరి రాజు కలిసి కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# పెట్టుబడిదారీ వ్యవస్థకు ట్రంప్ చికిత్స!

ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక, అమెరికా నాయకత్వంలో నడుస్తున్న ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మొత్తంగా వ్యవస్థీకృత మార్పులకు లోనవుతోంది. దీనికి చోదకశక్తి అంతర్గతంగానే పని చేస్తోంది. గతంలో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు 'మహా మాంద్యం' ఏర్పడినప్పుడు 'న్యూ డీల్'ను ప్రకటించారు. 1970 దశకంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పినప్పుడు నయా ఉదారవాద విధానాలను ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. దానికి స్పందనగా ట్రంప్ నాయకత్వంలో ఈ మార్పులు జరుగుతున్నాయి. ఆర్థిక రంగంలో ట్రంప్ ప్రభుత్వం ప్రధానంగా ప్రవేశ పెడుతున్న మార్పులు అయిదు విధాలుగా ఉన్నాయి. వాటిలో మొదటిది: అధిక దిగుమతి సుంకాలను విధించడం. బైటకు తరలిపోయిన పరిశ్రమలను తిరిగి అమెరికాకు రప్పించడానికి, తద్వారా అక్కడ ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సుంకాల పెంపు చేపట్టినట్టు చెప్పి సమర్థించుకుంటున్నారు. దేశ భద్రతకు సైతం ఈ విధానం అవసరం అంటూ చెప్తున్నారు. అయితే, ఈ విషయంలో లోతుగా, ముందుచూపుతో వ్యవహరిస్తున్నట్టు తోచదు. ఈ విధానం అమలు విషయంలో ఊగిసలాటలు కూడా కనిపిస్తున్నాయి. చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టగల దేశాలకు తరలిపోయిన సరుకుల ఉత్పత్తి పరిశ్రమలు ఏ మేరకు వెనక్కి వస్తాయన్నది ప్రశ్నార్థకమే. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం దిగుమతి సుంకం విధించారు. తర్వాత వెనక్కి తగ్గారు. కొంత జాగు తర్వాత తిరిగి సుంకం విధించారు. చైనాపై విధించే సుంకాలను పెంచారు. కార్లు, ఇతర వాహనాలు, స్టీల్, అల్యూమినియం తదితర ఉత్పత్తుల మీద కూడా సుంకాలను ప్రకటించారు. దానికి ప్రతిస్పందనగా అమెరికాతో వాణిజ్యం నడిపే దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలను ప్రకటిస్తున్నాయి.

రెండవ మార్పు: బడా పెట్టుబడిదారులు అమెరికన్ రాజ్య వ్యవస్థను స్వాధీనం చేసుకోవడం. ఇంతవరకూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వంటి నియంత్రణ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా ఉన్నాయి. గతంలో ఎస్ఇసి క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పగ్గాలు వేయడానికి ప్రయత్నించింది. అమెజాన్, మెటా వంటి గుత్త సోషల్ మీడియా ప్లాట్ఫాం సంస్థలను అదుపు చేయడానికి ఎఫ్టిసి ప్రయత్నించింది. ఇప్పుడు ఈ స్వతంత్ర సంస్థలను అమెరికన్ అధ్యక్షుడి శ్వేతసౌధానికి జవాబుదారీగా వ్యవహరించేలా వాటి ప్రతిపత్తిని మార్చివేశారు. బడా పెట్టుబడులు యథేచ్ఛగా దోచుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు అమెరికా లోని అగ్రశ్రేణి బడా వ్యాపారవేత్తలందరూ ట్రంప్ వెనుక మోహరించి వున్నారు. ట్రంప్ కు చెందిన విధాన రూపకల్పన వేదికలలో సైతం వారు ప్రవేశించారు. వారందరిలోకీ చెప్పుకోదగ్గవాడు ఎలన్ మస్క్. ఎక్స్ అనే సోషల్ మీడియా ప్లాట్ఫామ్‌కు, టెస్లా అనే వాహన తయారీ సంస్థకు అతడు అధిపతి. ఇప్పుడు ఎలన్ మస్క్ నేతృత్వంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంచే ఒక శాఖను ఏర్పరిచాడు ట్రంప్. అదే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ. దీనికి 50 బిలియన్ల డాలర్లు కేటాయించాడు. ప్రభుత్వానికి చెందిన ఏ విభాగమైనా ఈ డిఒజిఇ కి జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. మూడవ మార్పు: అమెరికాతో వాణిజ్య పరంగా, దౌత్య పరంగా సంబంధాలు నెరపే దేశాల నుండి తమకు కావలసిన వ్యూహాత్మకమైన భూభాగాలను, సహజ వనరులను, ఇతర సదుపాయాలను ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. గ్రీన్‌లాండ్, పనామా కాలువ, గాజా భూభాగం తనకే స్వంతం అని ప్రకటించాడు. అదే సమయంలో ఆ యా మిత్ర దేశాలకు అందిస్తూ వచ్చిన ఆర్థిక, సైనిక సహాయాలకు కోత పెడుతున్నాడు. నాలుగవది: ఉక్రెయిన్‌లో గాని, గ్రీన్‌లాండ్‌లో గాని, ఇతర దేశాలలో గాని ఉన్న కీలకమైన ఖనిజాలను తమకు కేటాయించాలని బెదిరిస్తున్నాడు. తర్వాత అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడేలా లేడు. ఐదవది: ప్రపంచ రాజకీయాలన్నీ అమెరికా చుట్టూ మాత్రమే తిరిగేలా చేయడానికి రష్యాతో మళ్ళీ సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. యూరప్ దేశాలతో సంబంధాలలో కూడా మార్పులు చేస్తున్నాడు. రష్యాతో సంబంధాలు మెరుగుపడితే ఆ దేశంలో లభించే ముడిసరుకులను అమెరికా పొందగలుగుతుంది. అమెరికాతో యూరప్ దేశాలు వ్యాపార సంబంధాలను కొనసాగిస్తాయి కాని వాటి రక్షణ బాధ్యత నుండి అమెరికా వైదొలగుతుంది.

ట్రంప్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించిన శ్వేత కార్మికులకు ఏదో ఒరగబోతోందన్న అభిప్రాయాన్ని కలిగించడం. అమెరికాకు మళ్ళీ పరిశ్రమలు తిరిగి వచ్చేస్తే వాటిలో తమకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు వారిలో కలిగించడం. ముఖ్యంగా అత్యంత సంపన్నుల ప్రయోజనాల కన్నా ట్రంప్ తమ ప్రయోజనాలను కాపాడేందుకే అధిక ప్రాధాన్యతనిస్తున్నాడన్న భ్రమలు వారిలో కలిగించడం ఒక లక్ష్యం. బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్యాన్ని తిరిగి బలంగా నెలకొల్పాలన్నది మరో లక్ష్యం. 1970 దశకం తర్వాత అమలు చేసిన నయా ఉదారవాద విధానాలు ద్రవ్య పెట్టుబడిపై నియంత్రణలను ఎత్తివేశాయి. రుణాల మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి వైపు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పాత్ర మారిపోయింది. అట్టడుగు తరగతుల సంక్షేమం కోసం నిలబడి, అందుకోసం సంపన్నులను నియంత్రించే విధానాలకు బదులు దానికి రివర్స్‌గా దిగువ తరగతుల నుండి సంపదను కొల్లగొట్టి సంపన్నుల వద్ద సంపద మరింతగా కేంద్రీకరించబడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయితే ఈ విధంగా సంపదను నిరవధికంగా కేంద్రీకరించడం అనేది ఎంతోకాలం పాటు కొనసాగించడం అసాధ్యం. ఈ విషయాన్ని 2008లో బద్దలైన సంక్షోభం తేటతెల్లం చేసింది. 1960 దశకం నుండి రెండు దశాబ్దాలపాటు పెట్టుబడిదారీ విధానానికి 'స్వర్ణయుగం' నడిచింది. ఆర్థిక వృద్ధి, కనీస స్థాయిలో ద్రవ్యోల్బణం, ఎక్కువ మోతాదులో ఉపాధి కల్పన, సంక్షేమ రాజ్యం అన్నీ ఆ కాలంలో సాధ్యపడ్డాయి. కాని నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా అవన్నీ అదృశ్యమయ్యాయి. అందుచేత పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను సమర్థించుకోవడం రాజకీయంగా పాత పద్ధతులలో సాధ్యపడడం లేదు.

'అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా చేద్దాం' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అని ట్రంప్ ఇచ్చిన నినాదం అతగాడి వెనుక ఉన్న అమెరికన్ పెట్టుబడిదారుల కోసమే. తక్కిన వారందరినీ, తన మిత్ర దేశాలతో సహా బలిచేసి, అమెరికాను మాత్రమే అగ్రస్థానంలో నిలపాలన్నదే ఆ నినాదం లక్ష్యం. అందుకోసమే ట్రంప్, అతని సహచరులు అమెరికన్ రాజ్య వ్యవస్థను చేజిక్కించుకుని అతి కొద్దిగా ఉన్న 'సూపర్ రిచ'కి మరింత సంపదను కట్టబెట్టే పనిలో ఉన్నారు. తక్కిన ప్రపంచం నుండి వనరులను చేజిక్కించుకుని తద్వారా అతి కొద్దిమంది సూపర్ రిచ్ వద్ద సంపదలను మరింతగా కేంద్రీకరించి, ఈ క్రమంలో అమెరికాలో ఉన్న కార్మిక వర్గానికి కొంత వరకూ విదిలిస్తే సరిపోతుందన్న దృష్టితో వాళ్ళు ఉన్నారు. ఈ పరిస్థితి సామ్రాజ్యవాద దేశాల మధ్య నెలకొన్న సంబంధాలలో మార్పుకు దారితీస్తోంది. గతంలో రెండు సార్లు ప్రపంచయుద్ధాలకు దారి తీసిన విధంగా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ఈ సారి పరిణమించకపోవచ్చు. ఆ సామ్రాజ్యవాద దేశాలలో ఒక ఆధిపత్య దేశం తన స్వార్థం కోసం తక్కిన సామ్రాజ్యవాద మిత్రులను సైతం తొక్కిపెట్టడానికి తయారౌతోంది. అందుకోసం తన మాజీ శత్రువులతో సైతం చేతులు కలిపేందుకు సిద్ధపడుతోంది. తక్కిన ప్రపంచాన్ని మొత్తంగా తన వలసగా మార్చుకుని తద్వారా తన దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడుకోవచ్చునని అమెరికన్ పాలకవర్గం భావిస్తున్నట్టు ఉంది. కాని ఇది ఒక వికృతమైన ప్రయత్నంగా తయారై విఫలం కాక తప్పదు. ఒక దురహంకారి నాయకత్వంలో అమెరికన్ శత కోటీశ్వరుల గుంపు సాగించే దోపిడీ ఎల్లకాలమూ కొనసాగిపోతుందనే భ్రమలో ఉన్నారు.

# రోజూ రాత్రి సజ్జలతో తయారు చేసిన రొట్టెలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..?



ఒకప్పుడు మన పూర్వీకులు చిరు ధాన్యాలనే ఆహారంగా తినేవారు. వారికి అన్నం సరిగ్గా లభించేది కాదు. దీంతో అన్నాన్ని ఎప్పుడో పండుగలు లేదా శుభ కార్యాల సమయంలోనే తినేవారు. రోజూమాత్రం చిరు ధాన్యాలనే తినేవారు. వాటిల్లో రాగులు, సజ్జలు, జొన్నలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. చాలా మంది తిన్న ఆహారాల్లో జొన్నల తరువాతి స్థానంలో రాగులు నిలుస్తాయి. కేవలం మన దేశంలోనే కాదు, ఆఫ్రికా దేశాల వాసులు కూడా సజ్జలను అధికంగా తింటారు. అందుకనే వారు అంత దృఢంగా ఉంటారు. సజ్జల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. సజ్జలను పిండి చేసి దాంతో జావ లేదా రొట్టె, ఉప్మా వంటివి చేసి తినవచ్చు. సజ్జలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**షుగర్‌కు మెడిసిన్..**

100 గ్రాముల సజ్జలను తింటే మనకు సుమారుగా 378 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 73.97 గ్రాములు, ఫైబర్ 8.5 గ్రాములు, 10.67 గ్రాముల ప్రోటీన్లు, 4.07 గ్రాముల కొవ్వులు, బి కాంప్లెక్స్ విటమిన్లు, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, పొటాషియం, మెగ్నిషియం, కాపర్, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు మంచి మొత్తాల్లో లభిస్తాయి. అందువల్ల సజ్జలను పోషకాలకు నెలవుగా చెబుతారు. సజ్జలను రోజూ తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. పిండి పదార్థాలు అధికంగా ఉన్నప్పటికీ ఇవి త్వరగా రక్తంలో కలవవు. పైగా సజ్జల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు సజ్జలను తింటే షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ లో ఉంచుకోవచ్చు. మధుమేహం అదుపులో ఉంటుంది. రోజూ రాత్రి పూట సజ్జలతో తయారు చేసిన రొట్టెలను తింటుంటే మేలు జరుగుతుంది.

**కొలెస్ట్రాల్‌కు..**

సజ్జలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. సజ్జలను ఆహారంలో భాగం చేసుకుంటే ప్రోటీన్లు సైతం అధికంగానే లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందివ్వడంతోపాటు కండరాలను నిర్మిస్తాయి. దీంతో దేహం చక్కని ఆకృతిని పొందుతుంది. అలాగే సజ్జలను తింటే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**మహిళల సమస్యలకు..**

పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్‌తో బాధపడే మహిళలకు సంతానం కలిగే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. కానీ అలాంటి మహిళలు రోజూ సజ్జలను తింటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి. పిల్లలు కలుగుతారు. సజ్జల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణక్రియ. మెరుగు పడేలా చేస్తుంది. వీటిని తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ ఉండవు. రోజూ రాత్రి సజ్జలతో తయారు చేసిన జావ లేదా రొట్టెలను తింటే మలబద్దకం తగ్గుతుంది. సజ్జల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సహజసిద్ధమైన డిటాక్స్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల సజ్జలను తింటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. ఇలా సజ్జలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక వ్యాధులను తగ్గించుకోవడంతోపాటు పోషకాలు కూడా సమృద్ధిగా లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# రోజూ గుప్పెడు బ్లూబెర్రీలను తినండి..ఆరోగ్యంగా ఉండండి..!

మనకు తినేందుకు ఆరోగ్యకరమైన ఆహారాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది అనారోగ్యాలను కలిగించే ఆహారాలనే తింటున్నారు. వీటితో రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో చాలా మంది స్నాక్స్ పేరిట చిరుతిళ్లను, బేకరీ ఆహారాలను, నూనె పదార్థాలను అధికంగా తింటుంటారు. ఇలా ఎప్పుడో ఒకసారి తింటే ఫర్లేదు. కానీ కొందరికి మాత్రం రోజూ సాయంత్రం సమయంలో ఆయా ఆహారాలు ఉండాల్సిందే. ఇవన్నీ బరువును అధికంగా పెంచుతాయి. కొవ్వు పెరిగేలా చేస్తాయి. దీంతో డయాబెటిస్ వస్తుంది. దీర్ఘకాలంలో లివర్‌లో కొవ్వు కూడా పెరుగుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య రావడంతోపాటు గుండె పోటు కూడా వస్తుంది. కనుక సాయంత్రం సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాలను తినాలి. ఈ జాబితా గురించి చెబితే బ్లూ బెర్రీలు ముందు వరుసలో నిలుస్తాయని చెప్పవచ్చు.

అధిక బరువు తగ్గుతారు..

బ్లూ బెర్రీలు మనకు అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లతోపాటు పండ్ల దుకాణాల్లోనూ కనిపిస్తుంటాయి. వీటిని డ్రై ఫ్రూట్స్‌గా మార్చి కూడా విక్రయిస్తున్నారు. అయితే బ్లూ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బ్లూ బెర్రీలను పోషకాలకు నెలవుగా చెబుతారు. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, మాంగనీస్ అధికంగా ఉంటాయి. క్యాలరీలు కూడా చాలా తక్కువగానే ఉంటాయి. ఒక కప్పు బ్లూ బెర్రీలను తింటే 80 క్యాలరీలు లభిస్తాయి. కనుక అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

**కండరాల నొప్పులకు..**

బ్లూ బెర్రీలను తినడం వల్ల కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు పని ముగించాక బ్లూ బెర్రీలను తింటే కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాలు యాక్టివ్‌గా మారుతాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మళ్లీ పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. బ్లూ బెర్రీల్లో ఉండే మెగ్నిషియం కండరాల వాపులను తగ్గిస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు బ్లూబెర్రీలను తింటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి వాపులను తగ్గించడంతోపాటు ఆక్సీకరణ ఒత్తిడిని



కంట్రోల్ చేస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**మెదడు పనితనానికి..**

బ్లూ బెర్రీలలో పాలిఫినాల్స్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య దూరమవుతుంది. బ్లూబెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇవి వాపులను, ఒత్తిడిని తగ్గిస్తాయి. గుండె పోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బ్లూబెర్రీలను తింటే కంటి ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఉండే యాంథో సయనిన్స్ కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు పెరిగేలా చేస్తాయి. కళ్లలో ఉండే రెటీనా సంరక్షించబడుతుంది. బ్లూబెర్రీలను తింటే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు సైతం మెరుగు పడుతుంది. ఇలా ఈ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# గ్రీన్ బీన్స్‌ను తరచూ తింటే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..? తెలిస్తే వెంటనే తింటారు..!

గ్రీన్ బీన్స్.. చాలా మంది వీటిని చూసే ఉంటారు. ఇతర కూరగాయల్లాగే ఇవి కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంటాయి. కానీ గ్రీన్ బీన్స్‌ను తినేందుకు చాలా మంది అంతగా ఆసక్తిని చూపించరు. గ్రీన్ బీన్స్‌ను ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వారు తమ ఆహారాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. గ్రీన్ బీన్స్ వాస్తవానికి చాలా ఆరోగ్యకరమైన కూరగాయల కిందకు వస్తాయి. గ్రీన్ బీన్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ గ్రీన్ బీన్స్‌ను తింటే అనేక వ్యాధులు నయం అవుతాయని వారు అంటున్నారు. అంతేకాదు.. ఈ బీన్స్ అనేక పోషకాలకు నెలవుగా కూడా ఉన్నాయి. గ్రీన్ బీన్స్‌ను తరచూ తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది.

**కొలెస్ట్రాల్ లెవల్స్..**

బీన్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. గ్రీన్ బీన్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.



# పర్పుల్ రంగు క్యాబేజీ.. దీన్ని ఎప్పుడైనా తిన్నారా..? కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చి తినండి..!



క్యాబేజీని మనం తరచూ వండుకుని తింటుంటాం. క్యాబేజీ, కాలిఫ్లవర్ ఇవి ఒకే వర్గానికి చెందిన కూరగాయలు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు వీటిని తినకూడదు. కానీ ఇతరులు ఎవరైనా సరే క్యాబేజీని నిరభ్యంతరంగా తినవచ్చు. క్యాబేజీలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అయితే మనకు క్యాబేజీ పలు రకాల రం గుల్లో లభిస్తుంది. మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగు క్యాబేజీని తింటుంటాం. కానీ పర్పుల్ రంగు క్యాబేజీ ఇంకా శ్రేష్టమైనదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పర్పుల్ రంగు క్యాబేజీని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలు లభిం చడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధులు దరి చేరకుండా ఉంటాయని చెబుతున్నారు.

**గాయాలు మానేందుకు..**

పర్పుల్ కలర్‌లో ఉండే క్యాబేజీలో అనేక విటమిన్లు ఉంటాయి. ఈ క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని సంరక్షిస్తుంది. శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి విటమిన్ సి సహాయ పడుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు బలాన్నిస్తుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వర గా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా సురక్షితంగా ఉండవచ్చు. పర్పుల్ రంగు క్యాబేజీలో పొటాషియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు తరచూ ఈ క్యాబేజీని తింటుంటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు.


**క్యాల్షియం..**

పర్పుల్ కలర్ క్యాబేజీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ క్యాబేజీని తింటే త్వరగా ఎముకలు అతుక్కుంటాయి. ఈ క్యాబేజీలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్ ఉంటాయి. అందువల్లే ఈ క్యాబేజీ పర్పుల్ రంగులో ఉంటుంది. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పర్పుల్ కలర్ క్యాబేజీని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు బీపీని తగ్గించడంతోపాటు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడి హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

పర్పుల్ రంగు క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఈ క్యాబేజీలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. మలం సరిగ్గా బయటకు వచ్చేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పర్పుల్ రంగు క్యాబేజీలో ఉండే యాంథో సయనిన్స్ శరీరంలోని వాపులను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ క్యాబేజీని తింటే బరువు నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఇన్ని లాభాలు ఉన్నాయి కనుక ఇకపై మీకు ఈ క్యాబేజీ కనిపిస్తే

# ఖాళీ కడుపుతో వీటిని తినడం ఎంత డేంజరో తెలుసా..?



రాత్రి పన్నెండు గంటలు ఖాళీ కడుపుతో ఉండటం అంటే మన శరీరం దాదాపు రాత్రంతా ఉపవాసం ఉన్నట్టే. తరువాతి రోజును రిఫ్రెషింగ్ గా స్టార్ట్ చేయాలంటే మన జీవక్రియలకు అవసరమైనంత శక్తి లభించాల్సిందే. అందుకే మనం రోజును ఏం తిని మొదలు పెడుతున్నామనేది చాలా ముఖ్యం. కొన్ని రకాల ఆహారాలు ఖాళీ కడుపుతో తినకుండా ఉండటం మంచిదని ఆహార నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే అవి ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయంటున్నారు. ఖాళీ కడుపు ఆమ్లాలను కలిగి ఉంటుంది. ఇవి జీర్ణాశయంలోని సున్నితమైన పొరను చికాకు పరుస్తాయి. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఫైబర్ కలిగిన సమతుల అల్పాహారం తిన్నప్పుడే రక్తంలో చక్కెర స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. మనం రోజంతా ఫోకస్ గా ఉండేందుకు ఉదయం అంతా స్థిరమైన శక్తిని అందించడానికి సహాయపడుతుంది. అయితే, బ్రేక్ ఫాస్ట్ లో ఈ కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవచ్చు. మరికొన్ని తీసుకోకూడదట. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నిమ్మకాయ నీరు త్రాగడం వల్ల మీ జీవక్రియను ప్రారంభించడానిక చక్కని మార్గం. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపడుతుంది. ఓట్ మీల్ ఫైబర్ కు గొప్ప మూలం. ఉదయం అంతా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. గ్రీకు పెరుగులో ప్రోటీన్, ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి, ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గుడ్లు ప్రోటీన్ తో పాటు మరెన్నో అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి కడుపునింపడంతో పాటుగా పోషకాలతో కూడిన అల్పాహారంగా పనిచేస్తాయి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. జీవక్రియను పెంచడానికి కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. బెర్రీలు కేలరీలు తక్కువగా మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇవి బరువు నిర్వహణకు గొప్ప ఎంపికగా చేస్తాయి. బాదం పప్పులు ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ ఫైబర్ కు ఇది మంచి మూలం. ఇవి ఖాళీ కడుపుతో సంతృప్తికరమైన చిరుతిండిగా చేస్తాయి. చియా గింజలు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఫైబర్ కు మంచి సోర్స్ గా పనిచేస్తాయి. ఇవి మీ ఉదయం దినచర్యకు పోషకాలను జోడిస్తుంది. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల కడుపులో యాసిడ్ ఉత్పత్తి పెరుగుతుంది. కొంతమందికి అసౌకర్యం కలుగుతుంది. కారంగా ఉండే ఆహారాలు కడుపు పొరను చికాకుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ లేదా అజీర్ణానికి దారితీస్తాయి. సిట్రస్ పండ్లు యాసిడ్లను కలిగి ఉంటాయి. ఖాళీ కడుపుతో వీటిని తింటే కడుపులో చికాకు కలిగిస్తాయి. కార్బోనేటేడ్ పానీయాలు, ముఖ్యంగా ఖాళీ కడుపుతో తినేటప్పుడు, గ్యాస్ ఉబ్బరం కలిగిస్తాయి. చక్కెర కలిగిన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలలో వేగంగా పెరుగుదలకు కారణమవుతాయి. దీని వలన రోజు తరువాత తినే ఆహారంలో హెచ్చుతగ్గులు సంభవిస్తాయి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ఆమె తీరుతో నేనెంతో స్ఫూర్తి పొందా



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు హీరోగా ఓ భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'ఎస్ఎస్ఎంబి29' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తుంది. తాజాగా ఒడిషాలో ఈ సినిమా ఒక షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. షూటింగ్ తర్వాత చిత్ర యూనిట్ అక్కడ కొంతమందితో దిగి ఫోటోలు కూడా వైరల్ అయ్యాయి. అయితే ఈ షూటింగ్ పూర్తి చేసుకొని తిరిగి ఆమెరికా వెళ్తున్న ప్రియాంక చోప్రాకి ఓ ఆసక్తికర అనుభవం ఎదురైందట. సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని వెళ్తున్న ఫోటోలను ప్రియాంక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంది. వాటితో పాటు ఆమె ఓ వీడియో కూడా షేర్ చేసింది. ఈ వీడియోలో ఆమె ఓ మహిళను చూసి ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. 'విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వద్ద నాకు జామపళ్లు విక్రయిస్తు ఓ మహిళ కనిపించింది. నాకు జామపళ్లు అంటే ఎంతో ఇష్టం. నేను ఆమెను ఆపి ఎంత అని అడిగితే.. రూ.150 అని చెప్పింది. నేను రూ.200 ఇచ్చి మిగిలిన డబ్బు ఉంచుకోమని చెప్పాను. ఆమెకు అదే జీవనాధారం అని నాకు తెలుసు. అయితే ఆమె అక్కడి నుంచి వెళ్లి.. కొంత సమయానికి తిరిగి వచ్చి ఇంకొన్ని పళ్లు ఇచ్చింది. ఆమె నిజమైన వర్కింగ్ ఉమెన్. సాయాన్ని ఆమె కోరుకోలేదు. అమె నా మనస్సు గెలుచుకుంది' అంటూ ప్రియాంక పేర్కొంది.

# అందుకే ఆ సినిమా ఫ్లాప్:



'టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ'.. బాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్ మూవీ. అక్షయ్ కుమార్ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు వసూళ్లు సాధించింది. అయితే ఈ సినిమా బాలీవుడ్ నటి, ఎంపి జయబచ్చన్‌కి నచ్చలేదట. అందుకు కారణం ఆ సినిమా పేరే. అందుకోసం ఆ సినిమాను ఇప్పటివరకూ ఆమె చూడలేదట. 2017లో విడుదలైన 'టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ' సినిమాలో అక్షయ్‌కుమార్‌కి జంటగా భూమి ఫడ్నేకర్ నటించింది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న టాయిలెట్ల కొరతను ఎత్తి చూపుతూ.. ఈ సినిమాను తెరకెక్కించాడు ధర్శకుడు శ్రీనారాయణ్ సింగ్. అయితే సూపర్ హిట్ అయిన ఈ సినిమా మాత్రం జయబచ్చన్ దృష్టిలో ఫ్లాప్ అట. సినిమాలు చూసే విషయంలో తనకు కొన్ని కండీషన్స్ ఉన్నాయని.. టైటిల్ నచ్చకపోతే ఆ సినిమాకూడా చూడను అని జయ అన్నారు. 'టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ టైటిల్‌ని చూడండి. అలాంటి టైటిల్ ఉన్న సినిమాని నేను ఎప్పుడు చూడాలని అనుకోలేదు. ఛీ ఛీ అదేం పేరు? ఆ సినిమా బ్లాక్‌బస్టర్ అయినా.. నా దృష్టిలో మాత్రం ఫ్లాప్‌యే' అని జయ పేర్కొన్నారు.

# అలరించే 'ఓ అందాల రాక్షసి'



దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు. షెరాజ్ మెహదీ ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి రాబోతున్నారు. ఈ చిత్రంలో విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా, తేజిందర్ కౌర్ సహ నిర్మాతగా షేర్ సమర్పణలో ఈ చిత్రం రాబోతోంది. ఈనెల 21న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో వైభవంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ, 'ఉమెన్ సెంట్రిక్‌గా సాగే ఈ సినిమా కథ చాలా బాగుంది. స్క్రిప్ట్ కూడా చాలా నచ్చింది. ఇలాంటి చిన్న సినిమాలు పెద్ద విజయాన్ని సాధించాలి. భాష్యశ్రీ కథ, షెరాజ్ టేకింగ్ బావుంది. ఈనెల 21న రాబోతున్న ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'చిన్న చిత్రాల్లో నటించి మాలాంటి వాళ్లకు సపోర్ట్ ఇచ్చిన తమ్మారెడ్డికి థ్యాంక్స్. ఈ సినిమా థియేటర్లోకి రానంతవరకే చిన్న సినిమా. ఒకసారి మా సినిమా థియేటర్‌లోకి వచ్చాక దాని రేంజ్ ఏంటో ఆడియన్స్‌కి తెలుస్తుంది. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నా' అని హీరో షెరాజ్ మెహదీ చెప్పారు.

# స్వచ్ఛమైన ప్రేమకథా చిత్రం



వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కాలమేగా కరిగింది'. ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై మరే శివశంకర్ నిర్మించారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్‌స్టోరీగా తెరకెక్కిన ఈ సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ప్రొడ్యూసర్ మరే శివశంకర్ మాట్లాడుతూ, 'ఈ సినిమాకు సపోర్ట్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్‌కి, ఆనంద్ దేవరకొండకు థ్యాంక్స్. ఆదిత్య మ్యూజిక్ మా పాటలు బాగా రీచ్ అయ్యేలా సపోర్ట్ చేసింది. అచ్చ తెలుగులో చేసిన స్వచ్ఛమైన ప్రేమ కథ ఇది. మీరంతా మా మూవీని ఈ నెల 21న థియేటర్స్‌లో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం' అని అన్నారు. 'మోస్ట్ పొయెటిక్ లవ్ స్టోరీ మా సినిమా అని చెప్పేందుకు గర్వంగా ఉంది. మా మూవీ ట్రైలర్ లాంచ్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్‌కి థ్యాంక్స్. ఆయన ప్రశంసలు మా సినిమాకు దక్కడం సంతోషంగా ఉంది. మా సినిమా పొయెటిక్‌గా ఉంటుంది. ఈ కథను తన మ్యూజిక్‌తో మరింత బ్యూటీఫుల్‌గా తయారు చేశారు మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ బాగున్నాయి అంటే అందుకు గుడప్పన్ మ్యూజిక్ వన్ ఆఫ్ ది రీజన్. డీవోపీ వినీత్ మా సినిమాకు కళ్లలా పనిచేశాడు. తన కెమెరాతో సినిమాను అందంగా చూపించాడు. ఎడిటర్ యోగేష్ ఎన్ని వెర్షన్స్ అయినా చేసి ఇచ్చాడు' అని డైరెక్టర్ శింగర మోహన్ తెలిపారు.

# ఆద్యంతం నవ్విస్తాం



సప్తగిరి నటించిన చిత్రం 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఈ సినిమా ఈనెల 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సప్తగిరి మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, సప్తగిరి ఎల్.ఎల్.బి, వజ్ర మకుట దర గోవిందా.. ఈ మూడు సినిమాలు కమర్షియల్ జోనర్‌లో మెప్పించే చిత్రాలు చేశాను. ప్రజలు 100% ఆదరించారు. ఫన్ జోనర్‌లో కామెడీకి మంచి స్కోప్ ఉండే ఒక క్యారెక్టర్ చేయాలనుకున్నాను. అలాంటి సమయంలో ఈ 'పెళ్లి కాని ప్రసాద్' కథ వచ్చింది. స్క్రిప్ట్ విన్నాను చాలా నచ్చింది. డైరెక్టర్ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నవ్వించాడు. అప్పుడే సినిమా డెఫినెట్‌గా వర్కౌట్ అవుతుందని నమ్మకం వచ్చింది. చిన్నచిన్న డౌట్స్ ఉంటే మారుతి వద్దకి, తీసుకువెళ్లి వినిపించాం. ఆయన విని చాలా బాగుందని చెప్పి, ఫస్ట్ కాపీతో రమ్మని చెప్పారు. ఫస్ట్ కాఫీ తీసుకెళ్లి ఆయనకి చూపించాం. సినిమా చూసి చాలా అప్రిషియేట్ చేశారు. సరైన దారిలో సినిమాని తీసుకెళ్లారని అభినందించారు. టైటిల్ సెలక్షన్ డైరెక్టర్‌దే. వెంకటేష్ కెరీర్‌లో ఐకానిక్ క్యారెక్టర్ 'పెళ్లి కాని ప్రసాదు'. ఈ కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆ టైటిల్ వెయిట్‌ని కాపాడేలా ఉంటుంది సినిమా. ఎంటర్టైన్మెంట్ చాలా అద్భుతంగా వర్కౌట్ అయింది. అనిల్‌కి థాంక్స్ చెప్తున్నాను. శిరీష్ ఈ సినిమా చూసి మమ్మల్ని అభినందించారు. ఈ సినిమాని ఎస్వీసిలో రిలీజ్ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. నా కెరీర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా, యాక్టర్‌గా దిల్ రాజు బ్యానర్‌లోనే మొదలైంది. వాళ్ళు కంటెంట్ నచ్చితేనే సినిమాని రిలీజ్ చేస్తారు. మా సినిమాని రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రభాస్, వెంకటేష్, దిల్ రాజు, శిరీష్, మారుతి, అనిల్ రావిపూడి అందరూ చాలా హెల్ప్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ సినిమాతో ఆద్యంతం నవిస్తాం.

# 'కిల్లర్ ఆర్టిస్ట్' హిట్ మూవీగా నిలుస్తుంది



"కిల్లర్ ఆర్టిస్ట్' థియేటర్లలో చూడాల్సిన సినిమా. ఓటీటీలో చూడాల్సింది కాదు. సురేష్ బొబ్బిలి తన మ్యూజిక్‌తో సినిమాకు ప్రాణం పోశాడు. ఈ సినిమా సక్సెస్‌పై నమ్మకంతో ఉన్నాం. హత్య చేయడాన్ని కళగా భావించే ఓ వ్యక్తి కథ ఇది. ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్‌తో మొదలై, రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా టర్న్ తీసుకుంటుంది. మన సమాజంలో జరుగుతున్న ఓ వాస్తవ ఘటన ఆధారంగా ఈ సినిమా కథ రాసుకున్నాం. సెన్సార్ బోర్డు సూచన మేరకు 'ఆర్టిస్ట్' టైటిల్‌ని 'కిల్లర్ ఆర్టిస్ట్'గా మార్చాం. ఆడియన్స్ సరికొత్త రొమాంటిక్ థ్రిల్లర్ సినిమాను చూస్తారు' అని కథానాయకుడు సంతోష్ కల్వచెర్ల, జేమ్స్‌వాట్ కొమ్ము అన్నారు. సంతోష్ కల్వచెర్ల, క్రిషేకా జంటగా నటించిన సినిమా 'కిల్లర్ ఆర్టిస్ట్'. రతన్‌రిషి దర్శకత్వంలో ఎస్‌జేకే ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మించిన ఈ చిత్రం ఈనెల 21న విడుదల కానుంది. నైజాంలో ఈ సినిమాను మైత్రీమూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ విడుదల చేస్తోంది. ప్రచార కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సంతోష్ కల్వచెర్ల, జేమ్స్‌వాట్ కొమ్ము మాట్లాడారు.

# ఆసక్తికరంగా 'లూసిఫర్ 2




మలయాళ హీరో మోహన్‌లాల్ నటించిన 'లూసిఫర్2: ఎంపురాన్' తెలుగు ట్రైలర్ ను విడుదల చేసింది. 2019లో వచ్చిన లూసిఫర్ చిత్రానికి సీక్వెల్‌గా ఈ మూవీని తెరకెక్కించారు. మోహన్‌లాల్ ను ఎలివేషన్ చేస్తూ ఉన్న ఈ ట్రైలర్ ఉంది. హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ కీలక పాత్రలో నటించారు. పొలిటికల్ వారసుడు కోసం జరిగే ఈ సన్నివేశాలతో ఆసక్తికరంగా ట్రైలర్ ఉంది. దీనికి దీపక్ దేవ్ ఇచ్చిన బీజీఎమ్స్ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. మార్చి 27న విడుదల కానున్న ఈ మూవీపై తెలుగులో కూడా భారీ అంచనాలు ఉన్నాయి. భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మించగా తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని నిర్మాత దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు. "ఎల్ 2 ఎంపురాన్'లో స్టీఫెన్ గట్టుపల్లి (ఖురేషి అబ్రమ్)గా మోహన్‌లాల్, ఆయనకు రైట్ హ్యాండ్‌లా జయేద్ మసూద్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు.

# రాజకీయ ఒత్తిళ్లకు లొంగారు

నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో పనిచేసే పైస్థాయి అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనయ్యారని, వారు నైతికంగా అవినీతి పరులుగా మిగిలారని దర్శకుడు అనురాగ్ కశ్యప్ విమర్శించారు. నెట్‌ఫ్లిక్స్ యూకేలో స్ట్రీమింగ్ అవుతున్న 'అడోలసెన్స్' అనే వెబ్ సిరీస్‌ను ప్రశంసిస్తూ ఇలాంటి ప్రాజెక్టులను భారత్‌లో ఆ సంస్థ తిరస్కరిస్తుండటం దారుణమని ఖండిరచారు. నెట్‌ఫ్లిక్స్ ఇండియా దర్శకుల సృజనాత్మక స్వేచ్ఛను అణచివేస్తోందనీ, కమర్షియల్ కంటెంట్‌ను మాత్రమే ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన 'మాక్సిమం సిటీ' వెబ్‌సిరీస్‌ను నెట్‌ఫ్లిక్స్ 2024లో రద్దుచేయగా అప్పట్లోనే ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. తాజాగా మరోసారి నెట్‌ఫ్లిక్స్ ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు 'మాక్సిమం సిటీ' రద్దుకు రాజకీయ ఒత్తిళ్లే కారణమనీ, సృజనాత్మక స్వేచ్ఛపై ఆంక్షలు విధించటం దుర్మార్గమని ఖండిరచారు. యూకే వెబ్ సిరీస్ 'అడోలసెన్స్' ఈనెల 13 నుంచి యూకేలో చక్కగా స్ట్రీమింగ్ అవుతోందన్నారు. ఈ సిరీస్ యుక్తవయస్సు చీకటి అంశాలు, ఆన్‌లైన్ ద్వేషం, సామాజిక సమస్యలను చూపిస్తుందని వివరించారు. ఇలాంటి సాహసోపేతమైన కథను నెట్‌ఫ్లిక్స్ ఇండియా అణచివేస్తోందని విమర్శించారు.

# కోర్టుకు హాజరైన చాహల్ దంపతులు.. మీడియాపై ధనశ్రీ అసహనం

టీమ్ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్  ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్న విషయం తెలిసిందే. ఈ అంశంలో ఫ్యామిలీ కోర్టు ఇవాళ తుది తీర్పు వెలువరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ చాహల్, ధనశ్రీ వర్మ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనశ్రీని చూసిన మీడియా సిబ్బంది ఆమెను చుట్టుముట్టారు. ఆమెపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ బిహేవియర్..? అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ధనశ్రీకి రూ.4.75 కోట్లు భరణం చెల్లించేందుకు అంగీకరించిన చాహల్..! చాహల్, ధనశ్రీ వర్మ దంపతులు విడిపోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరి విడాకుల అంశానికి సంబంధించి కీలక విషయం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ అంశంలో నేడు తుది తీర్పు వెలువడనున్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం ఇద్దరూ దరఖాస్తు చేసుకున్నారు.  పరస్పర అంగీకారంతో ఈ జంట విడాకులు తీసుకోవాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఆరు నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా అందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు. దీనిని సవాల్ చేస్తూ చాహల్ తరపు న్యాయవాది హైకోర్టును  ఆశ్రయించగా అందుకు న్యాయస్థానం పిటీషన్‌దారుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో వీరి విడాకుల అంశానికి సంబంధించి కీలక విషయం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ అంశంలో నేడు తుది తీర్పు వెలువడనున్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. 2022 నుంచే విడివిడిగా ఉంటున్నందున మళ్లీ ఆరు నెలల కూలింగ్ పీరియడ్ అవసరం లేదని స్పష్టం చేసింది. అంతేకాదు మార్చి 20 లోపు విడాకుల అంశంపై తుది తీర్పు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న చాహల్‌ను



# ఆర్ఆర్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్.. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌గా సంజూ శాంసన్



న్యూఢిల్లీ: రాజస్థాన్ రాయల్స్(%=ఘయిఘర్ష్టుఘఅ =శీఘ్ర్రీం%) జట్టుకు రైజింగ్ స్టార్

రియాన్ పరాగ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఐపీఎల్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు అతనే సారథిగా కొనసాగుతాడు. రెగ్యులర్ కెప్టెన్ సంజూ శాంసన్.. ఆ మ్యాచుల్లో స్పెషలిస్టు బ్యాటర్ కమ్ ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌గా ఆడనున్నాడు. ఇటీవల శాంసన్ చేతి వేలికి శస్త్ర చికిత్స జరిగింది. అయితే అతను పూర్తి స్థాయి కీపర్‌గా బరిలోకి దిగేందుకు ఇంకా క్లియరెన్స్ దక్కలేదు. దీంతో శాంసన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడుకోవాలని రాజస్థాన్ రాయల్స్ ప్లాన్ వేసింది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్ సమయంలో.. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో శాంసన్ వేలికి గాయమైన విషయం తెలిసిందే. బ్యాటింగ్ చేసేందుకు శాంసన్‌కు క్లియరెన్స్ ఇచ్చింది. కానీ వికెట్ కీపింగ్ చేసేందుకు బీసీసీఐ ఎక్సలెన్స్ సెంటర్ నుంచి ఇంకా అనుమతి రాలేదు. శాంసన్ వేళ్లకు మరింత రెస్టు కావాలని ఎక్సలెన్స్ సెంటర్ అభిప్రాయపడింది. దీంతో 23 ఏళ్ల రియాన్ పరాగ్‌కు .. రాజస్థాన్ రాయల్స్ సారథ్య బాధ్యతలను అప్పగించారు. కోహ్లీ తర్వాత ఐపీఎల్‌లో అతి పిన్న వయసులో కెప్టెన్సీ చేపట్టనున్నట్లు ప్లేయర్‌గా రియాన్ పరాగ్ నిలవనున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తన తొలి మ్యాచ్‌లో మార్చి 23వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనున్నది. ఆ తర్వాత మార్చి 26వ తేదీన కోల్‌కతాతో, 30వ తేదీన చెన్నైతో ఆడనున్నది. వికెట్ కీపింగ్, ఫీల్డింగ్ కోసం క్లియరెన్స్ దక్కే వరకు.. శాంసన్ స్పెషలిస్టు బ్యాటర్‌గా ఆడుతాడని ఆర్ఆర్ ఓ ప్రకటనలో తెలిపింది. పూర్తిగా ఫిట్ అయిన తర్వాత మళ్లీ సారథిగా శాంసన్ బరిలోకి

# చాహల్, ధనశ్రీ విడాకుల వేళ.. ఆసక్తికర పోస్ట్ పెట్టిన మహ్‌వశ్



టీమ్ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ , ధనశ్రీ వర్మ  వివాహ బంధానికి తెరపడ్డట్టే. వీరు గత నెల విడాకుల కోసం మంజూరు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ అంశంలో నేడు ఫ్యామిలీ కోర్టు తుది తీర్పు వెలువరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్  ఆసక్తికర పోస్ట్ పెట్టారు. 'అబద్ధాలు, దురాశ, మోసానికి దూరంగా ఉంచిన దేవుడికి ధన్యవాదాలు.. ఇవాళ అద్దం ముందు ధైర్యంగా నిల్చోగలుగుతున్నా' అని అర్థం వచ్చేలా పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌కు లవ్ సింబల్స్‌తో ఉన్న డ్రెస్‌తో దిగిన కొన్ని ఫొటోలను పంచుకున్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.

కాగా, ధనశ్రీ వర్మతో విడాకుల అనంతరం చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్జే మహ్‌వశ్ తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్‌గా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ   ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ వార్తలకు బలం చేకురింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచే కాకుండా పలు ఈవెంట్స్‌లో కూడా ఇద్దరూ జంటగానే మెరిశారు. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తుంది.

**ధనశ్రీకి రూ.4.75 కోట్లు భరణం చెల్లించేందుకు అంగీకరించిన చాహల్..!**

చాహల్, ధనశ్రీ వర్మ దంపతులు విడిపోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరి విడాకుల అంశానికి సంబంధించి కీలక విషయం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ అంశంలో నేడు తుది తీర్పు వెలువడనున్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం ఇద్దరూ దరఖాస్తు చేసుకున్నారు. ఇక 2022 నుంచే ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారట. పరస్పర అంగీకారంతో ఈ జంట విడాకులు తీసుకోవాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఆరు నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా అందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు. దీనిని సవాల్ చేస్తూ చాహల్ తరపు న్యాయవాది హైకోర్టును ఆశ్రయించగా అందుకు న్యాయస్థానం పిటీషన్‌దారుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. 2022 నుంచే విడివిడిగా ఉంటున్నందున మళ్లీ ఆరు నెలల కూలింగ్ పీరియడ్ అవసరం లేదని స్పష్టం చేసింది. అంతేకాదు మార్చి 20 లోపు విడాకుల అంశంపై తుది తీర్పు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న చాహల్‌ను పెండ్లి చేసుకున్నారు.

# ఐపీఎల్‌లో ఇక బౌలర్లకు పండగే.. సలైవాపై నిషేధం ఎత్తివేయనున్న బీసీసీఐ..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్ పాల్గొనే బౌలర్లకు బీసీసీఐ గుడ్‌న్యూస్ అందించబోతున్నది. సలైవా యూజ్‌పై ప్రస్తుతం ఉన్న బ్యాన్‌ను బీసీసీఐ ఎత్తివేయనున్నది. వాస్తవానికి గతంలో సలైవా (లాలాజలం) వాడడం గతం నుంచి అమలులో ఉన్నా.. కరోనా నేపథ్యంలో ఐసీసీ నిషేధించింది. ఆ తర్వాత ఐపీఎల్‌లోనూ నిషేధం విధించారు. లాలాజలాన్ని ఉపయోగించి.. బౌలర్లు బంతిని షైన్ అయ్యేలా చేసి రివర్స్ సింగ్‌కు ప్రయత్నిస్తుంటారు. ఇది చాలా ఎఫెక్టివ్ టెక్నిక్. బంతి పాతబడిన సందర్భంలో.. బౌలర్లు సలైవాను ఉపయోగించి బంతిని మెరిసేలా చేస్తూ రివర్స్ స్వింగ్‌కు చేపట్టే అవకాశం ఉండేది. ప్రస్తుతం కరోనా నిబంధనలు అమలు లేకపోవడం, ముప్పు కూడా ఏమీ లేకపోవడంతో బీసీసీఐ బ్యాన్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని భావిస్తున్నది. గురువారం జరిగే కెప్టెన్ల సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తున్నది. బ్యాన్‌పై కెప్టెన్లు అందరూ ఏకాభిప్రాయానికి వస్తే సానుకూల నిర్ణయం వచ్చే అవకాశం ఉంది.

**బౌలర్ల డిమాండ్ ఇదే..**

గతంలో టీమిండియా ఫాస్ బౌలర్ మహ్మద్ షమీ సైతం సలైవా వాడేందుకు అనుమతి ఇవ్వాలని ఐసీసీని కోరాడు. బౌలర్లు సలైవా వినియోగించడం తప్పనిసరని.. లేకపోతే బ్యాట్స్‌మెన్‌కు పూర్తిగా అనుకూలంగా ఉంటుందని షమీ పేర్కొన్నారు. బౌలర్లు రివర్స్ స్వింగ్‌కు ప్రయత్నిస్తామని.. కానీ, సలైవా వాడడానికి అనుమతి లేదని.. బ్యాన్ ఎత్తివేయాలని కోరుతున్నామని.. రివర్స్ స్వింగ్ ఆటను ఆసక్తికరంగా మారుస్తుందని తెలిపాడు. దక్షిణాఫ్రికా బౌలర్ వెర్నన్ ఫిలాండర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ టీమ్ సౌతి సహా పలువురు ప్లేయర్లు సలైవా వాడుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. దీనిపై ఇప్పటి వరకు ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోయినా.. ఐపీఎల్‌లో బ్యాన్ ఎత్తివేస్తే మాత్రం బౌలర్లకు ఎంతో ఊరట కలుగనున్నది. ఇదే జరిగితే బ్యాట్‌కు, బంతికి మధ్య జరిగే పోరాటం ఆసక్తికరంగా మారనున్నది.

**కొత్త రూల్‌ని తీసుకువస్తారా..?**

ఇప్పటి వరకు డీఆర్ఎస్ కేవలం అవుట్, నాటౌట్, నోబాల్, వైడ్‌బాల్ వరకు మాత్రమే ఐపీఎల్‌లో వినియోగిస్తున్నారు. తాజాగా ఈ సీజన్ నుంచి హైట్ వైడ్‌బాల్‌కు సైతం డీఆర్ఎస్‌ను వాడనున్నట్లు సమాచారం. బ్యాటర్‌పై నుంచి బంతి ఎక్కువ ఎత్తు నుంచి వెళ్లిన సందర్భంలో వైడ్ బాల్ అవునో.. కాదో తెలుసుకునేందుకు డీఆర్ఎస్‌ను వాడుకునేందుకు ప్లేయర్స్‌కు అనుమతి లభించనున్నది. దాంతో ఆట మరింత ఆసక్తికరంగా మారనున్నది. తాజాగా ఈ నిబంధనపై సైతం కెప్టెన్ల సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

**22 నుంచి ఐపీఎల్ షురూ..**

ఐపీఎల్ 18వ ఎడిషన్ ఈ నెల 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగనున్నది. ఈ సంవత్సరం 65 రోజుల్లో 13 వేదికల్లో 10 జట్లు పోటీపడనున్నాయి. టోర్నీలో మొత్తం 74 మ్యాచులు జరుగుతాయి. ఇందులో 70 లీగ్ మ్యాచులు, నాలుగు ప్లే ఆఫ్ మ్యాచులు ఉంటాయి. ఫైనల్‌తో సహా ప్లేఆఫ్ మ్యాచులన్నీ మే 20 నుంచి 25 వరకు హైదరాబాద్, కోల్‌కతాలో జరుగుతాయి. క్వాలిఫయర్-1, ఎలిమినేటర్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. క్వాలిఫయర్-2, ఫైనల్‌కు కోల్‌కతా ఆతిథ్యం ఇస్తుంది. ఐపీఎల్-2025లో మొత్తం 12 డబుల్ హెడర్‌లు ఉంటాయి. తొలి మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు.. రెండో మ్యాచ్

# చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన రోహిత్ సేనకు 58 కోట్ల క్యాష్ రివార్డు ప్రకటించిన బీసీసీఐ



న్యూఢిల్లీ: ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీని భారత్ జట్టు గెలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించిన రోహిత్ సేనకు.. బీసీసీఐ భారీ నగదు నజరానా ప్రకటించింది. చాంపియన్స్ ట్రోఫీలో ఆడిన భారత క్రికెటర్లకు 58 కోట్ల క్యాష్ ప్రైజ్‌ను బీసీసీఐ ఇవాళ ప్రకటించింది. క్యాష్ ప్రైజ్ అందుకునేవారిలో క్రికెటర్లతో పాటు కోచింగ్, సపోర్ట్ స్టాఫ్, సెలెక్షన్ కమిటీ సభ్యులు ఉంటారు.

రోహిత్ శర్మ నేతృత్వంలో ఇండియన్ జట్టు.. పాక్ ఆతిథ్యం ఇచ్చిన చాంపియన్స్ ట్రోఫీలో డామినేట్ చేసినట్లు బీసీసీఐ తన ప్రకటనలో తెలిపింది. ఫైనల్లో ప్రవేశించేందుకు టీమిండియా వరుసగా నాలుగు విజయాలను నమోదు చేసింది. బంగ్లాదేశ్‌పై తొలి గ్రూపు మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత పాకిస్థాన్‌పై ఆరు వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. గ్రూపు చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 44 రన్స్ తేడాతో గెలిచింది. ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై నాలుగు వికెట్ల తేడాతో నెగ్గింది. ఐసీసీ టైటిళ్లను వరుసగా గెలవడం ప్రత్యేకమైందని, అంతర్జాతీయ స్థాయిలో టీమిండియా అంకితభావానికి, ఉత్తమ ఆటతీరుకు క్యాష్ రివార్డు సంకేతమని బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ తెలిపారు.

# ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్..?

ఐపీఎల్ 18వ సీజన్‌కు రెండురోజుల్లో మొదలవనున్నది. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ సారథి, ధనాధన్ ధోనీ ఇన్నింగ్స్‌ను చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఇప్పటికే ప్రాక్టీస్‌లో స్సికర్లు, ఫోర్లు బాదడం ప్రాక్టీస్ చేస్తుండడం అభిమానులు మరింత ఉత్సాహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే ఎంఎస్ ధోనీ రిటైర్‌మెంట్‌పై సీఎస్‌కే మాజీ బ్యాట్స్‌మెన్ రాబిన్ ఉతప్ప ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం ధోనీకి ఆటపై అంకిత భావంతోనే ఉన్నాడని.. రిటైర్‌కాకపోతే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఆటపై ప్రేమ తగ్గలేదని.. మక్కువ ఎప్పటికీ తగ్గుతుందని తాను అనుకోవడం లేదని.. అందుకే ఇప్పటికీ ఆడగలుగుతున్నాడని తెలిపాడు. ఈ వయసులోనూ వికెట్ల వెనుక చురుగ్గా ఉన్నారని.. ఈ నైపుణ్యం, మక్కువ ఉన్నప్పుడు ఆడకుండా ఆపాల్సిన అవసరం లేదని అనుకుంటున్నానని చెప్పాడు. ఈ సీజన్ చివరిలో రిటైర్మెంట్ ప్రకటించినా.. మరో నాలుగు సీజన్లు ఆడినా తానుమాత్రం ఆశ్చర్యపోనని చెప్పుకొచ్చాడు.